www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 18 | జూలై | 2026
పేజీలు : 8

## పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి



-లబ్దిదారుల ఆమోదంతో కొనుగోలు చేయాలి
-ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి
-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

2 లో

# సమస్యల సుడిగుండలో గిరిబిడ్డలు..!



(ఫైల్)

- చట్టాలున్నా అమలు శూన్యం
- అభివృద్ధికి ఆమడదూరంలో అడవిబిడ్డలు
- విద్యా వైద్యం మౌలిక సదుపాయాలు అంతంతమాత్రమే..
- తూతూమంత్రంగా అటవీ హక్కుల పత్రాలు
- గిరిజన బతుకుల్లో వెలుగులు నింపని ఐటిడిఏలు
- జిఓ నెం.3 అమలు ఎక్కడ..?
- నేటి నుండి భద్రాద్రి జిల్లాలో టిజిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు
- గిరిజన సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యాచరణ

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దేశానికి స్వతంత్ర్యం వచ్చి సుమారు 8 దశాబ్దాలు గడుస్తున్నా రాష్ట్రంలోని గిరిజనుల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పులు చోటు చేసుకోలేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, గిరిజన సంక్షేమ చట్టాలు, అభివృద్ధి పథకాల అమల్లో తీవ్ర లోపాలు ఉండ టంతో అడవి బిడ్డలు ఇప్పటికీ సమస్యల సుడిగుండంలో కొట్టుమి ట్టాడుతున్నారు. భూ హక్కుల నుంచి మొదలు విద్యా వైద్యం ఉపాధి వరకు ప్రతీ రంగంలో గిరిజనులు అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో

మిగతా 2లో..

## గ్రంథాలయాలు విజ్ఞాన వికాస కేంద్రాలు

-ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి
- రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి



**ప్రజాపక్షం/చుంచుపల్లి :** గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి కేంద్రబిందువులని అన్నారు. చుంచుపల్లి మండల కేంద్రంలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాప నను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రాఘురామరెడ్డితో కలిసి ఆమె నిర్వహిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేవాలయాలు లాంటి గ్రంథాలయాలు విజ్ఞాన వికాసా నికి కేంద్ర బిందువులని, విద్యార్థులు, యువత, పాఠకులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రంథాలయాల్లో మౌలిక సదు పాయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తాని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో శక్తివంత మైన ఆయుధమని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడం కూడా రాజ్యాంగ విలువలను

మిగతా 2లో..

## సింగరేణి బ్లాస్టింగ్‌తో వణికిపోతున్న బీసీ కాలనీ





**70 ఇండ్ల పరిస్థితి దయనీయం పునరావాసం కల్పించాలని కాలనీవాసుల ధర్నా**

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో నిర్వహిస్తున్న భారీ బాంబు బ్లాస్టింగ్‌ల కారణంగా సమీపంలోని రేజర్ల బీసీ కాలనీవాసులు తీవ్ర భయాందోళన లకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్‌ల ప్రభా వంతో కాలనీలోని గుట్ట సత్యమ్మ తల్లి సమీపంలో నివసిస్తున్న సుమారు 70 ఇండ్లు పూర్తిగా శిథిలావ స్థకు చేరుకుని, ఎప్పుడు

మిగతా 2లో..

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




-ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి
-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంబి గార్డెన్‌లో తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ ఓనర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఎనిమిదవ జిల్లా మహాస భలు జరిగాయి. ఈ మహాసభలకు ముందు వందలాది ఆటోలతో ర్యాలీని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు బిజి క్లెమెంట్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహాసభలకు సూచికంగా ఏర్పాటు చేసిన జెండాను ముఖ్య అతిథిగా హాజరైన బి. వెంకటేశం ఆవిష్కరిం చారు. అనంతరం ఎండి జాకీరుద్దీన్, రావుల శ్రీనివాస్ అధ్యక్ష వర్గంగా జరిగిన సభలో వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2025 26 ఆర్థిక సంవత్సరంలో 69వేల నూతన ఆటోలు రిజిస్ట్రేషన్ జరిగాయ




న్నారు. ఒక ఆటోకు రూ. 15వేల నుండి రూ.20వేలు ట్యాక్స్ రూపంలో చెల్లిస్తున్నా రని వాటిలో కేవలం పది శాతం కూడా ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెచ్చించడం లేదన్నారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఏడాది రూ.3,600 కోట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి సంస్థకు ఇస్తుందని అందులో సగం ఆటో కార్మికులకు ఇచ్చిన వారి జీవితం బాగుపడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టే సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర ఏళ్ల అవుతున్నా ఆ హామీని నేటికి ఎందుకు నెరవేర్చలేదో సమాధానం చెప్పాలన్నారు. ఓలా, ఉబర్, రాపిడో వంటి సంస్థలు

మిగతా 2లో..

# సమస్యల సుడిగుండలో గిరిబిడ్డలు..!

**(మొదటిపేజీ తరువాయి)**
భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్, కుమరంభీమ్ ఆసీఫాబాద్, మహబూబాబాద్, జయ శంకర్ భూపాలపల్లి, నాగర్ కర్నూల్, నిర్మల్, ఆదిలాబాద్ తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో 32 ప్రధాన గిరిజన తెగల వారు నివశిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 36లక్షల 95వేల మంది గిరిజనులు రాష్ట్రంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరు రాష్ట్ర జనాభాలో 9.34 శాతంగా ఉన్నారు. ఈ గిరిజనుల కోసం అమలు చేయాల్సిన చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. భూ బదాలాయింపు నియంత్రణ చట్టాలు, అటవీహక్కుల చట్టం, పీసా చట్టం వంటి కీలక నిబంధనల అమలులో నిర్లక్ష్యం కారణంగా గిరిజనులు తమ హక్కులను కోల్పోతున్నారని సామాజిక సంస్థలు పేర్కొంటున్నాయి. ఏజెన్సీలో గిరిజనేతరుల ఆదిపత్యం పెరుగుతోందనన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భూములు, వ్యాపారాలు, కాంట్రాక్టులు ప్రభుత్వ పథకాల అమల్లో గిరిజనులకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. చట్టాల అమలుపై పర్యవేక్షణ లోపించడంతో ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతోందని అంటున్నారు.

**అభివృద్ధికి అమడ దూరంలో...**
రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులేస్తున్నప్పటికీ అనేక గిరిజన తండాలు, గూడేలు ఇప్పటికీ కనీస మౌళిక సదుపాయాలకు ఆమడ దూరంలో ఉన్నాయి. రహదారులు, తాగునీరు, విద్యుత్, కమ్యూనికేషన్, రవాణా సదుపాయాలు అందుబాటులో లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో అనేక గ్రామాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతున్నాయి. విద్యావైద్యం అందని ద్రాక్షాగా మారుతోంది. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు ఏర్పాటు చేసినప్పటికీ ఉపాధ్యాయుల కొరత, మౌళిక వసతుల సమస్య, విద్యార్థుల డ్రాపౌట్లు గిరిజన విద్యను దెబ్బతీస్తున్నాయి. మరోవైపు అటవీ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు, వైద్య సిబ్బంది, అంబులెన్సులు తగిన స్థాయిలో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను డోలీల్లో వైద్యం కోసం, ప్రసవం కోసం మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

**తూతూమంత్రంగా అటవీ హక్కుల చట్టం :** 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు వ్యక్తిగత సామూహిక హక్కుల పట్టాలు అందించాల్సి ఉన్నప్పటికీ అనేక దరఖాస్తులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికై మంజూరైన హక్కుల అమలులో కూడా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అటవీ ప్రాంతాల్లో తాతాకాలంగా స్వాదీనంలో ఉన్న భూములను గిరిజనులు సాగు చేసుకుంటుంటే అటవీ అధికారులు దాడులు చేస్తూ వేసిన పంటలను ధ్వసం చేస్తూ అమాయక గిరిజనులపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అధికారుల సర్వే తప్పులు తడకగా ఉందని, ఇందులోనూ పెద్ద ఎత్తున రాజకీయ జోక్యం చేటు చేసుకుంటుండగా అర్హులతు అన్యాయం జరుగుతోందని ఆరోపణలున్నాయి.

**సహజ వనరుల దోపిడీ...**
తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ప్రకృతి ప్రసాదించిన అనేక సహజవనరులైన బొగ్గు, ఇనుప ఖనిజం, బాక్సైట్, టేకు, ఔషద మొక్కలు, అటవీ ఉత్పత్తులు, నదీ జలాలు విలువైన వనరులు ఉన్నాయి. ఈ సహజ సంపద స్థానిన ప్రజలకు ఏ మాత్రం ఆదాయ వనరుగా మారక పోగా, ఈ సంపద దోపిడీకి గురవుతున్న కారణంగా గిరిజనుల బ్రతుకుల ఇంకా అంధకారంలోనే మగ్గుతున్నాయి.

**వెలుగులు నింపని ఐటిడిఏలు...**
గిరిజనాభివృద్ధి కోసం ఏర్పాటైన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ( ఐటిడిఏ)లు గిరిజనుల బ్రతుకుల్లో ఇంకా వెలుగులు నింపడంలో తడబాటును ప్రదర్శిస్తున్నాయి. గిరిజనాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలాలు రావడం లేదు. సంక్షేమ పథకాల అమలు కంటే పరిపాలనా వ్యవహారాలకే ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందని గిరిజన సంఘాలు అంటున్నాయి.

**జిఓనెం.3 ప్రశ్నార్థకం....**
గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు విద్యా ఉద్యోగాల్లో రక్షణ కల్పించాల్సిన జిఓ నెం.3 అమలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో గనులు, విద్యుత్ ప్రాజెక్టులు, కాగితపు పరిశ్రమలు, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటు చేసి ఇక్కడి సహజ వనరులను అప్పనంగా నియోగించుకుంటున్నప్పటికీ స్థానిక నిరుద్యోగ గిరిజన యువతకు ఆయా సంస్థల్లో ఉద్యోగాల కల్పన ప్రశ్నార్థకంగానే ఉంది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధిహామీ, స్వయం ఉపాధి పథకాల అమలు లోనూ లోపాలు ఉన్నాయని గిరిజన సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. రాజ్యాంగ బద్ధమైన హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్ బలంగా వినబడుతోంది.

**టిజిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యాచరణ :** నేటి నుండి రెండు రోజుల పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ గిరిజన సంఘం (టిజిఎస్) రాష్ట్ర 3వ మహాసభలు జరుగుతున్నాయి. పాల్వంచ కేంద్రంగా జరిగే ఈ మహాసభల తొలిరోజు శనివారం భారీ ప్రదర్శన నిర్వహించడంతో పాటు రెండో రోజు ప్రతినిధుల సభ జరగనుంది. ఈ సభ సాక్షిగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తెగలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి





**(మొదటిపేజీ తరువాయి)** ఏడాదికి వేల కోట్ల రూపాయలు కమిషన్ రూపంలో దండుకుంటున్నారని, అదే యాప్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తే ప్రతి ఏడాది మూడువేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని వెంకటేశం తెలిపారు. ప్రభుత్వమే ఒక యాప్ తయారు చేసి వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో స్టాండ్లలో కనీస వసతులు కల్పించాలని, ట్రాఫిక్ పోలీసుల వేధింపులను అరికట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చిన్న చిన్న సందులు, గొందుల్లో ప్రయాణికులను సురక్షితంగా దించే ఆటో కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎలక్ట్రానిక్, సిఎన్‌జి ఆటోలను 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని వెంకటేశం డిమాండ్ చేశారు. రూ. 10లక్షల లైఫ్ ఇన్సూరెన్స్‌తో పాటు ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను ఆటో కార్మికులకు ప్రభుత్వమే అమలు చేయాలన్నారు. త్వరగా ఆటో కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 12వేలు వారి ఖాతాల్లో జమ చేయాలని వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి లు సభలో పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐటియుసి జిల్లా సహయ కార్యదర్శులు నిమ్మటూరి రామకృష్ణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, గుండెపోంగు మల్లేష్, తెలంగాణ రాష్ట్ర ఆటో, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్లలో విచారణ సౌకర్యం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం రీజియన్ పరిధిలోని అన్ని బస్టాండ్లలో విచారణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు టిజిఎస్‌ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులకు ప్రయాణ అవసరాలు, ఇతర సౌకర్యార్థం అవసరమైన విచారణ కోసం అన్ని డిపో మేనేజర్లు, బస్ స్టేషన్ల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆర్‌ఎం తెలిపారు. ప్రయాణికులు ఖమ్మం డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225958, పాత బస్టాండ్ 9959225965, కొత్త బస్టాండ్ 9959225979 నెంబర్లను సంప్రదించాలని కోరారు. మధిర డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225961, మధిర బస్టాండ్ 7382925289, సత్తుపల్లి డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225962, సత్తుపల్లి బస్టాండ్ 9959225990, భద్రాచలం డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225960, భద్రాచలం బస్టాండ్ 9959225987, కొత్తగూడెం డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225959, కొత్తగూడెం బస్టాండ్ 9959225982, మణుగూరు డిపో పరిధిలో డిపో మేనేజర్ 9959225963, సురక్ష బస్టాండ్ మణుగూరు 9490553145, ఇల్లందు డిపో పరిధిలో డిపో మేనేజర్ 9063421452, ఇల్లందు బస్టాండ్ 9959225984 నెంబర్లను విచారణ నిమిత్తం ప్రయాణికులు సంప్రదించాలని ఆర్‌ఎం తెలిపారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పోరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్దిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. లబ్దిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు బృందంలో లబ్దిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశు వైద్యులు, సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వారం 25 మంది లబ్దిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసేవిధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలన్నారు. పరిపాలనా వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు. లబ్దిదారులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్దిదారుల బాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డివో శ్రీరామ్, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పోరేషన్ ఈడి ఎండి ముజాహీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. పురందర్, ఎంపిడివోలు, ఎపిఎంలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన వికాస కేంద్రాలు

**(మొదటిపేజీ తరువాయి)**
పరిరక్షించడమేనని అన్నారు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త పింఛన్లు వంటి పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధులు, రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలపై నేను, ఎంపీ రఘురాం బలంగా పోరాడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని, ప్రజల సమస్యలను పక్కపెట్టి రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. సభ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ ఏదైనా విషయాన్ని పార్లమెంటులో లేవనెత్తుతే దానిని ప్రక్కదోవ పట్టించేందుకు వేరే సమస్యను సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే.కరుణకుమారి, కొత్వాల శ్రీనివాసరావు, మండే హనుమంతరావు, శ్రీనివాసరెడ్డి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాస్టింగ్‌తో వణికిపోతున్న బీసీ కాలనీ

**(మొదటిపేజీ తరువాయి)**
కూలిపోతాయోనన్న భయంతో జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇంటి గోడలు పెద్దఎత్తున పగుళ్లు రావడం, పైకప్పు దెబ్బతినడం వల్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపించారు. ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోనూ సంబంధిత అధికారులు, సింగరేణి యాజమాన్యం పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. తక్షణమే ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లను గుర్తించి, బాధితులకు ప్రత్యామ్నాయ గృహాలు లేదా తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు శుక్రవారం పాస్టర్ కరుణ తేజ ఆధ్వర్యంలో గని ప్రాంతం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే ధర్నా నిర్వహించి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా బ్లాస్టింగ్‌లు కొనసాగుతున్నా భద్రతా చర్యలు చేపట్టకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు రాములు మృతి

## నివాళులర్పించిన కర్నాటి భాను ప్రసాద్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, గ్రామ కార్యవర్గ సభ్యులు మరికంటి రాములు (75) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్టీ శ్రేణులు తో కలిసి వారి భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉపసర్పంచ్ అలేటి ఉమమహేష్, సహాయ కార్యదర్శి లు భద్రజీ వేంకటేశ్వరరావు, బాలెబోయిన వేంకన్న శాఖ సభ్యులు ఉన్నారు.

# రికార్డుల్లో ఉండి అనుభవంలో భూమి లేకుంటే పాస్‌బుక్ క్యాన్సిల్



**- క్షేత్రస్థాయిలో గుర్తించిన భూములకే పట్టాలు జారీ**
**- కాకరవాయిలో రీ సర్వే, బీరోలు సీతారామ టన్నెల్ కాల్వ పనులను పరిశీలించిన కలెక్టర్ దివాకర్**



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రికార్డుల్లో భూమి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అనుభవంలో లేకపోతే అలాంటి భూములకు జారీ చేసిన పాస్‌బుక్‌లను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన భూములకే పట్టాలు జారీ చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని కాకరవాయి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వే పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని ప్రతిభూ యజమానికి న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులు పూర్తిగా సరిపోలిన తర్వాతే తుది నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు రెవెన్యూ అధికారులకు సహకరించి తమ భూమి వాస్తవ పరిస్థితులను తెలియజేసి తమ భూమి హక్కు పొందాలని, లేనిపక్షంలో ఉన్న పాస్‌బుక్‌లను రద్దు చేయటం జరుగుతుందని తెలిపారు. ఒక సర్వే నెంబర్లు రికార్డులో భూమి ఉండి వాస్తవ ఫీల్డ్ మీద భూమి లేకపోతే పాస్ బుక్ రద్దు చేయబడుతుందని, దీనికి ప్రతి రైతు సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వేని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత వంద సంవత్సరాల క్రితం భూ సర్వే రికార్డులు లెక్కించబడ్డాయని, మళ్లీ సర్వే చేయాలంటే వందేళ్లు పడుతుందని ఆయన తెలిపారు.అనంతరం దమ్మాయిగూడెం నుండి బీరోలు మధ్య సీతారామ టన్నెల్ కాల్వ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పనులు నాణ్యతాప్రమాణాలను అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాల్వ నిర్మాణం పూర్తయితే రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాస్‌రెడ్డి, నీటిపారుదల శాఖ డిఇ బాణాల రమేష్‌రెడ్డి, తహశీల్దార్ లూథర్‌విల్సన్, డిప్యూటీ తహశీల్దార్ సుధీర్, ఆర్‌ఐ లక్ష్మణ్, సర్పంచ్ గూడూరు ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, రైతులు కట్టుకూరి శ్రీనివాస్‌రెడ్డి, మోరపాక నాగయ్య, లింగయ్య, కొలిశెట్టి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షాల హెచ్చుతగ్గులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య సూచించారు. మండల పరిదిలోని కిష్టారం సొసైటీలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యామ్నాయ పంటల సాగుపంట కుంటల నిర్మాణం అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే వరి సాగును తగ్గించి, పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు, ఉలవ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. చెరువులు, బోర్‌బావుల ఆధారంగా వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గి తాగునీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అలాగే కరవును తట్టుకునే స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు ప్రతి రైతు పొలంలో పంట కుంటలు నిర్మించుకోవాలని, వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సూచనలను పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో పంటలను సాగు చేస్తే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి డి.ఎన్.కె. శ్రీనివాసరావు, ఏఈవో డి. నరేష్, పీఏసీఎస్ చైర్మన్ సీహెచ్. లక్ష్మీ నారాయణ, సర్పంచ్ నరుకుళ్ల రాజేశ్వరి అప్పారావు, సొసైటీ సీఈఓ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ అభివృద్ధిలో సిపిఐ పాత్ర కీలకం

**- వెంకట్రావుపై కాల్వ కబ్జా ఆరోపణలు చేయలేదు..**
**అలైన్‌మెంట్ మార్పుపైనే ప్రశ్నించం : సిపిఐ**
**- రాజకీయ లబ్ధి కోసం సిపిఐ పాకులాడుతుందని**
**నేను అనలేదు : శ్రీ సిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఆటోనగర్‌లో అభివృద్ధిలో సిపిఐ పాత్ర కీలకమని సిపిఐ మండల సమితి, కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ..ఆటోనగర్‌కు సంబంధించి పత్రికలో వచ్చిన కథనంపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే సిపిఐ నాయకుల బృందం అక్కడికి వెళ్లి పరిశీలించిందన్నారు. తమ నాయకుడిపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని నిరూపించేందుకే అక్కడికి వెళ్లామని, అంతేకాని శ్రీ సిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు కాల్వను కబ్జా చేశారని తాము ఎక్కడా చెప్పలేదన్నారు. కేవలం కాల్వ అలైన్‌మెంట్ మార్పు అంశాన్ని మాత్రమే ప్రస్తావించమని తెలిపారు. అంతేకాకుండా ఆటోనగర్ అభివృద్ధిలో దివంగత సిపిఐ నేత, ప్రగతి కో ఆపరేటివ్ ఆటోనగర్ మాజీ ఉపాధ్యక్షుడు శాబాద్ నారాయణరెడ్డి పాత్ర కీలకమైనదిగా పేర్కొన్నారు. అలాగే ఆటోనగర్ ఏర్పాటుకు సిపిఐ సహకారం అందించడంతో పాటు ఇప్పుడు ఆటోనగర్ ఏర్పాటైన ప్రాంతంలోని భూములు సిపిఐ పార్టీకి చెందిన రైతులవేనన్నారు.

**సిపిఐపై ఆరోపణలు చేయలేదు...**

ఇదిలా ఉండగా సిపిఐపై ఉద్దేశపూర్తకంగా ఆరోపణలు చేసినట్లు ఓ పత్రికలో వచ్చిన కథనంపై శ్రీసిటీ ఎండీ గరికపాటి వెంకట్రావు ప్రజాపక్షం వివరణ కోరగా స్పందించారు. ప్రస్తుతం తాను విజయవాడలో ఉన్నానని, గత వారం రోజులుగా అక్కడే ఉన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి విలేకరిగా పరిచయం చేసుకొని ఫోన్ చేసి సిపిఐ నాయకులు మీపై ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారని, అందుకు తాను కాల్వ అలైన్‌మెంట్ విషయం తనకు తెలియదని మాత్రమే సమాధానం ఇచ్చానని పేర్కొన్నారు. నేను ఎక్కడా సిపిఐ పార్టీపై రాజకీయ ఆరోపణలు చేయలేదు. సిపిఐ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతుందని కూడా నేను అనలేదు. అలాంటి ప్రచారం పూర్తిగా అవాస్తవం అని గరికపాటి వెంకట్రావు స్పష్టం చేశారు.

# కొత్త లంకపల్లి వద్ద ఆర్టీసీ బస్సు కింద పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధి లోని కొత్త లంకపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఖమ్మం నుండి సత్తుపల్లి వెళ్తున్న సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సు వెనుక చక్రాల కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన విదానాన్ని పరిశీలించి మృతుడు తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన రత్నాకర్ (35) గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుడు కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# ఆవిరవుతున్న రైతుల ఆశలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో జూన్ నెలలో కురిసిన వర్షాలకు కొందరు రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. జూలై నెలలో నేటికీ 17 రోజులు అయినా కూడా వర్షాలు కురవనందున నెర్రలు భారీ, వరి పంట రైతులు ఆశలు ఆవిరైతున్నాయి. దాంతోపాటు పత్తి రైతులు కూడా సాగు చేస్తున్న పత్తి వడపడి రైతుల్లో ఆశలు అడియాసలుగా మారుతున్నాయి. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇప్పటికీ 13 వేల ఎకరాలలో పత్తి వరి ఇదే పరిస్థితి కొనసాగుతూ వస్తుంది. మరి కొందరు పంటలను కొనసాగిద్దామంటే వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు.

# వానల కోసం పూజలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి ఆర్.సి.యం చర్చి పరిధిలో పలు గ్రామాలలో మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వానలు కోసం మరియ తల్లి స్వరూపంతో వీధి వీధినా తిరుగుతూ ప్రార్థనలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి ,చిన్న కోరుకొండి ,తాళ్లూరు వెంకటాపురం గ్రామాలలో మరియ తల్లి స్వరూపంతో ఆయా గ్రామాలలో వీధివీధిన ప్రత్యేక ప్రార్థనలతో తిరుగుతూ వర్షాలు బాగా కురవాలని పాడిపంటల తో పల్లెలు అభివృద్ధి పొందాలని ప్రజలు చల్లగా ఉండాలని కోరుతూ చర్చిలలో కతోలిక క్రైస్తవులు ఈ వారం రోజులు పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు, యువతీ యువకులు, మరియ దళ సభ్యులు తదితరులు పాల్గొంటున్నారు .

# అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/బోనకల్ః** జాతీయ సేవా సమితి బోనకల్ కళాశాల, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానవ అక్రమ రవాణా( హ్యూమన్ ట్రాఫికింగ్), సైబర్ ట్రాఫికింగ్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా యువత అక్రమ రవాణా, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని బాధ్యతయుతంగా వ్యవహరించాలని సూచించారు. మొబైల్ ఫోన్ల దుర్వినియోగం, చెడు సహవాసాల వల్ల కొందరు యువత తప్పుదారిపడుతున్నారని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు వారికి సరైన దిశానిర్దేం చేస్తాయని తెలిపారు. స్టూడెంట్ కౌన్సిలర్ జోనతాన్ బాబు మాట్లాడుతూ ఉద్యోగాలు సినిమా అవకాశాలు, ప్రేమ, పెళ్లి పేరుతో మోసపెట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న సంఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లఘుచిత్రాలు, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల సిబ్బంది భూపాల్, హరీష్, స్టూడెంట్ కౌన్సిలర్ జోనతాన్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు రాజేందర్ కుమార్, లక్ష్మీ కాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియకుమార్‌రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతిప్రియ, లైబ్రేరియన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/బోనకల్ః** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల క్షీణతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి పి వినయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం రాపల్లి గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మండలంలోని రాపల్లి, కలకోట, పెద్దబీరవల్లి, మోటమర్రి, నారాయణపురం గ్రామాల్లో వరిసాగు ఎక్కువగా జరుగుతోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంటల సరళిని మార్చుకొని తక్కువ వ్యవధిలో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. వరికి బదులుగా పెసర, కంది, మినుములు, నువ్వులు, కొర్రలు, జొన్నలు వంటి పంటలను సాగు చేస్తే తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో పంట కుంటలను ఏర్పాటు చేస్తోందని, వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవడం ద్వారా భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రయమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌కే హుస్సేన్‌సాహెబ్, సోసైటీ ఛైర్మన్ నాగేశ్వరరావుర, రైతులు పుల్లారావు, వెంకటేశ్వర్లు, జనార్ధన్, ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 31లోగా ఈకెవైసి పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని రేషన్‌కార్డు దారులు తమకు కేటాయించిన చౌక ధరల దుకాణానికి వెళ్లి జులై 31లోగా బయో మెట్రిక్ ఈకెవైసి పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొన్ని రేషన్‌కార్డులలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు మాత్రమే ఈకెవైసి పూర్తి చేయగా మిగిలిన వారు ఇంకా ఈకెవైసి చేయించుకోలేదని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందేందుకు ప్రతి కుటుంబ సభ్యుడి ఈకెవైసి తప్పనిసరి అని సందేహాలు ఉంటే సంబంధిత చౌక ధరల దుకాణం లేదా మండల పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

## బీఆర్ఎస్ ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలి



ప్రజాపక్షం/చంద్రుగొండ: బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరాధార ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆమె తుంగారంలో రూ 5లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చంద్రుగొండ బస్టాండ్ పునఃప్రారంభం, రూ 35లక్షల వ్యయంతో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, గ్రాంథాలయాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీఓ రాహుల్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎంఎల్ఏ తెల్లం



ప్రజాపక్షం/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని సీతారాంపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా విద్య, వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినులతో ఇంగ్లీష్‌లో మాట్లాడి వారి విద్యాభ్యాసం, సమస్యలను తెలుసుకుని మరింత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. తమ చదువు రోజులలో ఇలాంటి పాఠశాలలు లేవని, ప్రస్తుతం విద్యార్థులు మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కేసులో మరో నిందితుడు అరెస్ట్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : మైనర్ బాలికపై లైంగిక వేదింపుల కేసులో మరో నింధితుడు బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను 2టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు డిఎస్‌పి ఆదినారాయణ వివరాలు వెల్లడించారు. నింధితుడు మైనర్ బాలికలను కొత్తగూడెంలోని ఓల్డ్ డిపో పరిధిలోని ఓ గదికి తీసుకెళ్లిన సమయంలో ఆ గదిఓ నింధితునికి ఆశ్రయించిన కేసులో ఏ6 అయిన బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్ ఆశ్రయం కల్పించాడు. ఈ ఘటనకు సంబంధిచి బాధితురాలి తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా నింధితున్ని అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు.

## రేపాకుల లాలయ్యకు నివాళి



ప్రజాపక్షం/కారేపల్లి: సమ సమాజ నిర్మాణం కోసం ప్రజలను చైతన్యపరచి పోరాడటమే సీపీఎం సీనియర్ నాయకుడు రేపాకుల లాలయ్యకు నిజమైన నివాళి అని సీపీఎం రాష్ట్ర నాయకుడు పి సోమయ్య అన్నారు. మాణిక్యారం గ్రామంలో పోతర్ల నాగయ్య అధ్యక్షతన జరిగిన లాలయ్య రెండో వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ, నిరుద్యోగం, రైతు, కార్మిక సమస్యలపై విమర్శలు గుప్పించి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పి సోమయ్య పార్టీ జెండా ఆవిష్కరించగా, సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ లాలయ్య స్మారక స్తూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, పోతర్ల నాగేశ్వరరావు, పండగ కొండయ్య, ఎండి ఇస్మాయిల్, రేగల్ల మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/చుంచుపల్లి: రైతువ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో రైతులకు ఎల్ నినో ప్రభావం, వాతావరణ మార్పులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రాజేశ్వరి మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని రైతులకు వివరించారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా పప్పు దినుసులు, జొన్న, సజ్జ, కొర్రలు వంటి చిరుధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం ప్రతి ప్రాంతంలో ఒకే విధంగా ఉండదని, కాబట్టి రైతులు స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారం సీతారాములు, ఉప సర్పంచ్ పటాన్ మహమూద్ ఖాన్, ఏఈఓ మమత, పంచాయతీ కార్యదర్శి సురేష్, జీపీఓతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# తక్కువ నీటితో అధిక ఆదాయం..!

**- ఆరుతడి పండ్ల సాగుతో రైతులకు కొత్త ఆశలు**



ప్రజాపక్షం/తల్లాడ: వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల, సాగునీటి కొరత వంటి సవాళ్లు వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగు చేయగల అరుతడి పండ్ల తోటల వైపు అడుగులు వెయ్యాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకప్పుడు వరి, పత్తి వంటి నీటి ఆధారిత పంటలకే పరిమితమైన రైతులు ఇప్పుడు ధానిమ్మ, జామ, సీతాఫలం, నిమ్మ, ఉసిరి, నేరేడు వంటి పంట్ల సాగును లాభదాయకమైన ప్రత్యాన్మాయంగా భావిస్తున్నారు. వ్యవసాయ నిపుణులు కూడా భవిష్యత్‌లో నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున అరుతడి పంటలే రైతులను ఆర్థికంగా నిలబెడుతాయని సూచిస్తున్నారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువకాలం ఆదాయం అందించే ఈ పండ్ల సాగు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలాన్ని చేకూరుస్తోంది. ఖమ్మం జిల్లాతోపాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతులు సంప్రధాయ పంటల నుంచి అరుతడి పండ్ల సాగుకు మారుతున్నాయి. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులు అవలంభించడం వల్ల నీటి వినియోగం గననీయంగా తగ్గుతోంది. మొక్కలకు అవసరమైనంత నీరు మాత్రమే అందడం వల్ల నీటి వృథా నివారించబడుతోంది. ధానిమ్మ పంటకు దేశీయ, విదేశీ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉండగా జామకు ఏడాది పొడువునా మార్కెట్ లభిస్తోంది. సీతాఫలం, ఉసిరి, నేరేడు వంటి పండ్లకు ఔషధ గుణాలు ఉండటంతో వీటి వినియోగం కూడా పెరుగుతోంది. నిమ్మ సాగు ద్వారా కూడా రైతులు మంచి ఆదాయం పొందుతున్నారు. అరుతడి పండ్ల తోటలు ఒకసారి ఏర్పాటు చేసిన తర్వాత అనేక సంవత్సరాల పాటు దిగుబడినిస్తాయి. దీంతో ప్రతీ సీజన్‌కు మళ్లీ విత్తనాలు, దున్నకం వంటి ఖర్చులు తగ్గుతాయి. సరైన యాజమాన్యంతో సంవత్సరాల తరబడి స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం సూక్ష్మ నీటిపారుదల పథకాల కింద డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీలు అందిస్తోంది. రైతులు ఈ అవకాశాలను వినియోగించుకుంటే ప్రారంభ పెట్టుబడి భారం కూడా తగ్గుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ శాస్త్రీయ సాగు పద్ధతులు వివరిస్తున్నారు.

**- అరుతడి పండ్ల సాగు ప్రయోజనాలు...**

తక్కువ నీటితో సాగు చేయవచ్చు. ధీర్ఘకాలిక ఆదాయం లభిస్తుంది. మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. నీటి వనరుల సంరక్షణకు తోడ్పడుతుంది. భూసారం మెరుగుపడుతుంది. వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం ఉంటుంది. డ్రిప్ ఇరిగేషన్‌తో ఖర్చులు తగ్గుతాయి. ఎగుమతులకు అవకాశాలు పెరుగుతాయి. గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. రైతులు ఆదాయం స్థిరపడుతుంది.

**- రైతులకు నిపుణల సూచనలు...**

భూమి స్వభావాన్ని పరీక్షించుకుని తగిన పండ్లను ఎంపిక చేసుకోవాలి. ధృవీకరించిన నర్సరీల నుంచి మాత్రమే మొక్కలు కొనుగోలు చేయాలి. కలుపు నివారణ, సమతుల్య ఎరువుల వినియోగం, సకాలంలో కత్తిరింపు, తెగుళ్ల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మార్కెట్ అవసరాలను ముందుగానే తెలుసుకుని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలి. వర్షాధార వ్యవసాయ ప్రాంతాల్లో అరుతడి పండ్ల సాగు రైతులకు వరంగా మారే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. నీటిని ఆదా చేస్తూ అధిక ఆదాయాన్ని అందించే ఈ సాగు విధానం భవిష్యత్ వ్యవసాయానికి దిక్సూచిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. రైతులు ఆధునిక పద్ధతులు, ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకుంటే వ్యవసాయం మరింత లాభధాయకంగా మారడంతోపాటు నీటి వనరులను కూడా భావితరాలకు సంరక్షించే అవకాశం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# కోడిగుడ్డు అ'ధర'హో..!

**- రోడిగుడ్డు ధరకు రెక్కలు**
**- ప్రస్తుత ఒక గుడ్డు ధర రూ.8**
**- ఇంకా పెరిగే అవకాశం**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కోడిగుడ్డు ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఒక్క గుడ్డు ధర ప్రస్తుతం మార్కెట్లో రూ.8 ఉంది. ఇది క్రమంగా రూ. 10 చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది ఇదే సమయంలో ఒక్కొక్క గుడ్డు ధర రూ.6కు విక్రయించారు. హోల్ సెల్‌గా ప్రస్తుతం ధర 30 గుడ్ల ట్రే రూ.225 పలుకుతోంది. గడిచిన ఎండాకాలంలో వాతావరణం అత్యంత వేడిగా మారడంతో కోళ్లు సరిగా మేత తినగా కేవలం నీళ్లు తాగుతూ, అరకొర మేతమేస్తూ కాలం గడిపాయి. దీంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. నిర్వహణ ఖర్చుల పెరిగిపోవడంతో పౌల్ట్రీఫాం నిర్వాహకులు గుడ్ల ధరలు పెంచేస్తున్నారు. ఇదిలా ఉండగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎండా కాలంలో పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడిన విషయం తెలిసిందే.

**ఆకాశంలో గుడ్డు, చికెన్ ధరలు...**

ప్రస్తుతం మార్కెట్లో కోడిగుడ్లు, చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత 25 ఏళ్లుగా ఇంత పెద్ద మొత్తంలో గుడ్ల రేట్లు ఏనాడు పెరగలేదని కోడిగుడ్ల వ్యాపారులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం కొన్ని రోజుల పాటు గుడ్ల ధరలు తగ్గాయి. ఒక్కొక్క గుడ్డు ధర రూ.5 ఉన్నప్పుడు 30 గుడ్లతో కూడిన ట్రేను వినియోగదారులు ఒకే సారి కొనుగోలు చేసే వారు. కానీ నేటి ధరల కారణంగా పెద్ద మొత్తంలో గుడ్లను కొనుగోలు చేసేందుకు సముఖత చూపడం లేదు. చికెన్, గుడ్ల ధరలు పెరిగిన కారణంగా సామాన్య ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. నిత్యం వ్యాయామం చేసే వారు, జిమ్‌లకు వెళ్ళే యువత పెద్దఎత్తున గుడ్లను వాడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్ల వినియోగం అధికంగా ఉంటుంది. దీనికి తోడు కేక్‌ల తయారీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్ల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. అదే విధంగా పెద్ద మొత్తాల్లో వినియోగించే షాంపూల్లో పెద్ద మొత్తంలో కోడిగుడ్లు వాడకం ఎక్కువగా ఉంటుంది. దీంతో వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరిగిపోతున్నాయి.

# మన్యంలో తహసీల్దార్ పర్యటన

**-ప్రజల సమస్యలు తెలుసుకుని రెవెన్యూ సేవలపై అవగాహన**





ప్రజాపక్షం/ఆళ్లపల్లి: మండలంలోని మారుమూల బూసరాయి గ్రామాన్ని తహసీల్దార్ ఉమారాణి సందర్శించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, రెవెన్యూ సేవలపై అవగాహన కల్పించారు. రేషన్ కార్డులు, కుల, ఆదాయ, ఆధార్ తదితర ధ్రువపత్రాల కోసం ప్రజలు చేసిన విజ్ఞప్తులపై స్పందించిన తహసీల్దార్ అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. సర్టిఫికెట్లు పొందేందుకు కావాల్సిన పత్రాలు, విధానాలను వివరించారు. ముందుగా రెసిడెన్షియల్, జనన ధ్రువపత్రాలు ఆళ్లపల్లి రెవెన్యూ కార్యాలయంలో పొందాలని సూచించారు. అనంతరం ఆధార్, రేషన్ కార్డులు, ఓటు హక్కు లేని వారికి ఓటు నమోదు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం నేపథ్యంలో ఆగస్టు 5 తర్వాత అవసరమైన పత్రాలతో లేదా పత్రాలు లేని వారు కూడా తహసీల్దార్ కార్యాలయానికి రావాలని, అర్హత మేరకు రెవెన్యూ ధ్రువపత్రాలు జారీ చేస్తామని చెప్పారు. వర్ష సూచనలు ఉన్నప్పటికీ ప్రత్యేక చొరవతో పెద్ద వెంకటాపురం వరకు వాహనంలో, అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై బూసరాయి చేరుకున్న తహసీల్దార్, గ్రామ ప్రజలు, చిన్నారులకు బిస్కెట్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద వెంకటాపురం సర్పంచ్ వజ్జ ఉమా, ఉప సర్పంచ్ కొమరం రాజేష్, పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఫలించిన ఎంఎల్ఏ కూనంనేని కృషి

**- కొత్తగూడెంకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం**
**- రూ.10 కోట్ల నిధులు మంజూరు**
**- ఏడాదికి వెయ్యి మంది యువతకు శిక్షణ**
**-మూడెకరాల స్థలంలో భవన నిర్మాణం**
**- ముఖ్యమంత్రి, ఆర్అండ్‌బి మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన కూనంనేని**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో కొత్తగూడెంలో నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్స్ స్కిల్ డవలప్మెంట్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) భవన నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వం జిఓనెం. 398 ద్వారా మొదటి విడత రూ.10 కోట్ల నిధులను మంజూరు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నియోజకవర్గ యువతకు ఎంతో ప్రయోజనకరంగా మారనున్న ఈ భవనాన్ని మూడు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణా కేంద్రం అందుబాటోలికి వస్తే ఏడాదికి వెయ్యి మంది నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఎలాంటి పర్యవేక్షణా చార్జీలు లేకుండా ఈ నిర్మాణా పనులను రోడ్లు భవనాలశాఖ ద్వారా పూర్తి చేయించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించిన నిధులను నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్ కార్పస్ ఫండ్ నుండి భరిస్తారని ఆయన స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి యువత ఉపాధికి ఎంతో తోడ్పడే ఈ కేంద్రాన్ని మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూనంనేని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఐఆర్ గడువును పొడిగించాలి

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



ప్రజాపక్షం/సుజాతనగర్: ఓటు హక్కును నమోదు చేసుకునే ఎస్ఐఆర్‌ను గడువు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సుజాతనగర్ మండల కేంద్రంలో రజబ్ అలీ భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 నుండి ఇప్పటివరకు ఏడుసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న మళ్లీ ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కు నమోదు చేసుకునే ప్రక్రియ ప్రజాస్వామ్యానికి పెను భారంగా మారిందన్నారు. అణగారిన వర్గాల ప్రజల ఓటు హక్కును కొల్లగొట్టే ప్రక్రియ జరుగుతుందని తెలియజేశారు. సిపిఐ పార్టీగా ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు కాపాడే బాధ్యత తీసుకొని పనిచేయాలన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య మహాసభ పాల్వంచలో జరుగుతుందని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, సిపిఐ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యాదస్రు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, సుజాతనగర్ టౌన్ కార్యదర్శి బొడ్డు కేశవరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు వీర్ల మల్లేష్, సిపిఐ నాయకులు వీర్ల దుర్గాప్రసాద్, భూక్య శ్రీను, గడ్డం రాజేందర్, దండు సురేష్, కుమారి, కృష్ణ, కత్తి వెంకన్న, భాగం శశికాంత్, సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య మహాసభలు



ప్రజాపక్షం/పాల్వంచ : పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై, గిరిజన చట్టాలను పక్కాగా అమలు చేయాలనే లక్ష్యంతో పాల్వంచ పట్టణం లారీ అసోసియేషన్ హాల్ సోయం గంగులు, ఠానూనాయక్ ప్రాంగణంలో నేటి నుండి రెండు రోజుల పాటు తెలంగాణ గిరిజన సమాఖ్య 3వ, రాష్ట్ర మహా సభలు జరుగనున్నాయి. మొదటి రోజు పట్టణంలో భారీ ప్రదర్శనతో పాటుగా బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. 12 శాతం దేశంలో 12 శాతం జనాభా కలిగిన ఉన్న ఆదివాసీ గిరిజనులు వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్నారు. ప్రకృతిలో మమేకమైన గిరిజన సంస్కృతి భిన్నమైనది. స్వాతంత్ర్యం సిద్ధించి దాదాపు ఎనమిది వసంతాలు కావస్తున్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనులు తమ హక్కుల కోసం, జీవనం కోసం పోరాడుతూనే ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి పట్ల వివక్షతను కొనసాగిస్తున్నాయి. తమ బతుకులు దుర్భరమైన స్థితిలో ఉన్నాయని జల్, జంగిల్, జమీన్ నినాదంతో పోరాటం కొనసాగించిన కొమరం భీమ్, స్వతంత్ర సమర యోధుడు ఆదివాసీ గిరిజన హక్కుల పోరాట వీరుడు బిర్సాముండా, సేవాలాల్ మహారాజ్, ఠానూ నాయక్‌ల స్ఫూర్తితో గిరి పుత్రులకు రాజ్యాంగ బద్ధంగా చెందాల్సిన సర్వహక్కులు కల్పించాల్సి ఉన్నటువంటి ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాసి వేస్తున్నాయి. అనంతరం కొలువు దీరిన దొరల పాలన బూటకపు మాటలతో కాలయాపన చేశారు. చదువుకొన్న అనేక మంది గిరిజన బిడ్డలు ఉపాధి లేక కుటుంబాలను పోషించలేక ఆత్మ హత్యలకు, బలవన్మరణాలకు గురైన పరిస్థితులు కండ్ల ముందే కదలాడుతున్నాయి. ప్రజా పాలనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ళ డిక్లరేషన్ అమలు చేయాలని, గిరిజన సమాఖ్య పోరాటంతో సాధించుకొన్న ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు నేటికి సరైన విధానంలో ఖర్చు చేయటకుండా దారి మళ్ళిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చటంలో ప్రభుత్వం చొరవ చూపటం లేదు. తదితర హక్కుల సాధన కోసం పాల్వంచ పట్టణంలో నేటి నుండి రెండు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య 3వ, మహా సభలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



ప్రజాపక్షం/సుజాతనగర్: వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల షెడ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో చికెన్ సిండికేట్



ప్రజాపక్షం/భద్రాచలం : చికెన్ సిండికేట్ రాజ్యమేలుతోంది. భద్రాచలం చికెన్ మార్కెట్‌లో చికెన్ ధరలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. చికిన్ ప్రియులు ఈ ధరలకు కొనుగోలు చేయలేకపోతున్నారు. వాస్తవానికి పౌల్ట్రి ఫామ్‌లో బర్డ్ రైతు గేటు ధర రూ.150 నుండి రూ.170 వరకు ఉంటుంది. అది కూడా పౌల్ట్రీ యూనియన్ల ధరల మీద ఆధార పడి ఉంటుంది. కాగా భద్రాచలం మార్కెట్‌లో చికెన్ వ్యాపారులు సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయిస్తుననట్లు వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. స్కిన్ చికెన్ ధర రూ.280, స్కిన్ లెస్ రూ.300 వరకు విక్రయిస్తున్నారు. అదే ధర ప్రక్కనే ఉన్న భూర్గంపాడు, సారపాక లక్ష్మీ పురంతో పాటు ఖమ్మం, మదిర, వైరా, తల్లాడతో పాటు పలు ప్రాంతాల్లో కిలో చికెన్ స్కిన్ కిలో ధర రూ.260, స్కిన్ లెస్ ధర రూ.300 నుండి రూ.320 వరకు విక్రయిస్తున్నారు. దీనిపై వినియోగదారులు ప్రశ్నిస్తే ఇక్కడింతే అంటూ వ్యాపారులు సమాధానం ఇస్తున్నరని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చెకిన్‌రేట్లపై ఆరాతీసి వినియోగదారులు దోపిడీకి గురికాకుండా చూడాలని కోరుతున్నారు.

## సభ్యత్వం, 'సర్'ను విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/బూర్గంపాడు: తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్, పినపాక నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ దిండిగల రాజేందర్ సారపాకలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రతి మద్దతుదారుడికి సభ్యత్వం కల్పించాలని సూచించారు. అలాగే సర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి అర్హులైన ఓటరు ఎన్యుమరేషన్ ఫారమ్ ఆన్‌లైన్ అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి సభ్యత్వ నమోదు, సర్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి



ప్రజాపక్షం/బూర్గంపాడు: ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఏటీఎం పవన్‌కుమార్ సూచించారు. శుక్రవారం సోంపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కంది, జొన్న, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి పంటల సాగుతో నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. యూరియా కొరత లేదని, అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. యూరియా యాప్ లేదా మీ సేవ ద్వారా రైతులు బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో సోంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో గిరిజన విద్యార్థిని మాన్వితకు ప్రవేశం



ప్రజాపక్షం/కూసుమంచి: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని హత్యతండాకు చెందిన గిరిజన విద్యార్థిని బాదావత్ మాన్విత దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్(మెకానికల్ ఇంజినీరింగ్)ప్రవేశం సాధించి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్, విజయలక్ష్మీ దంపతుల కుమారై అయిన మాన్విత జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026లో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించింది. గ్రామీణ, గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని దేశ అత్యున్నత విద్యాసంస్థలో సీటు సాధించడం విశేషమని పలువురు అభినందించారు. మాన్విత విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇల్లందులో ప్రత్యేక పారిశుధ్య పనులు



ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు మున్సిపాలిటీ 2వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. హనుమాన్ దేవాలయం వెనుక నుంచి సత్యనారాయణపురం వెళ్లే ప్రధాన రహదారి, బ్రిడ్జి వరకు జేసీబీ సహాయంతో రోడ్డు పక్కన పెరిగిన పొదలు, వృక్షాలు, చెత్తా చెదారాన్ని తొలగించి రహదారిని పరిశుభ్రం చేశారు. దీంతో ప్రజల రాకపోకలు సులభరమవడంతో పాటు వర్షాకాల ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకుడు దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, 2వ వార్డు కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నేలమర్రి నాగరాజు పాల్గొని పనులను పర్యవేక్షించారు. స్థానికులు ఛైర్ పర్సన్ చర్యలను అభినందించారు.

# వరి బదులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి

## -రైతులకు కలెక్టర్ దివాకర్ టిఏస్

**ప్రజాపక్షం/కూసుమంచి :** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ సూచించారు. కూసుమంచి మండలం పోచారం గ్రామంలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కంది, జొన్న, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి పంటల సాగుతో నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. యూరియా కొరత లేదని, ఖమ్మం జిల్లాలో అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కూసుమంచి మండలానికి ఇప్పటి వరకు 20,400 యూరియా బస్తాలు కేటాయించామని తెలిపారు. యూరియా యాప్ లేదా మీ సేవ ద్వారా రైతులు బుక్ చేసుకోవచ్చని సూచించారు. కోతుల బెడదతో పంటల మార్పు



ఇబ్బందిగా ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓలు రవి, జానీ, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ వితరణ



**ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీ:** ఆత్కూరు ప్రాథమిక పాఠశాలకు శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆశాజ్యోతి ఫౌండేషన్ తరపున విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ కోనా లక్ష్మి మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, వారికి చేయూతనిచ్చి ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి బృందం మటూరు మురళి, మాటూరు గిరిజ, చీకటి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం ఎస్.శ్యామ్‌ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎస్‌డి.గుల్జార్, ఎండి కమాల్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/మధిర మున్సిపాలిటీ:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిరలో డిగ్రీ మొద టి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ స్పెషల్ ఫేస్ అడ్మిషన్లు ఈ నెల20 నుంచి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్పెషల్ ఫేస్‌లో రిజిస్ట్రే షన్లు ఈ నెల20 నుంచి 26 వరకు నిర్వహిం చబడతాయని, వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల27వ రకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముదస్తు దశల్లో దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోయిన విద్యార్థులు ఈ స్పెషల్ ఫేస్ ద్వారా దరఖాస్తు చేసుకొని డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని సూచించారు. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని స్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవీంద్రారెడ్డి 9440257256, వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ 9441786508, దోస్త్ సమన్వయకర్త ఎస్.ఇందిర 9553359879, డాక్టర్ పి.సుజాత 9177734879లను సంప్రదించాలని తెలిపారు.



## విపత్తుల సమయంలో అప్రమత్తతపై అవగాహన

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ ఆధ్వర్యంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజలకు విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు ఎలా? అప్రమత్తంగా ఉండాలి, ప్రాణ నష్టాన్ని ఎలా? తగ్గించుకోవాలి అనే అంశంపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే విపత్తుల సమయంలో రక్షణ చర్యలు, ప్రాథమిక సహాయం అందించే విధానాలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించి విద్యార్థులు, ప్రజలకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో, ధైర్యంగా వ్యవహరిస్తూ సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వినయేందర్‌రెడ్డి, కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు, మున్సిపాలిటీ ఆర్వో శ్రీధర్‌రెడ్డి, టిపిఓ సతీష్, చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అడవి మల్లెల గ్రామపంచాయతీని సందర్శించిన ట్రైనీ డిపిఓ

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శిక్షణలోనున్న జిల్లా పంచాయతీ అధికారి రవిరాజ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల గురించి అభివృద్ధి పనుల గురించి గ్రామ పంచాయతీ సర్పంచ్ మందడపు.లీలావతి, కార్యదర్శి మహేష్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ మీద అనేక సూచనలు సలహాలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ లోని అడివిమల్లెల విలేజ్ పార్క్ ను,పల్లె ప్రకృతి వనాన్ని, అవెన్యూ ప్లాంటేషన్ ను ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ పార్క్ పల్లె ప్రకృతి వనం నిర్మాణం నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పాలకవర్గాన్ని, గ్రామపంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని అభినందించారు. రవి రాజ్ కుమార్ వెంట మండల పంచాయతీ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.



## రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండలంలో వర్షాభావ పరిస్థితులు ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు పడలేదని, దీనిని దష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మధిర వ్యవసాయ సంచాలకులు ఇమ్మని వాణిశ్రీ సూచించారు. మండల పరిధిలోని మామునూరు గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ సదస్సులో ఆమె మాట్లాడుత ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని రైతులు వరి పంట బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా అపరాల పంటలైన పెసర, మినుములు, అలసంద వంటి తక్కువ నీటి వినియోగం ఉన్నటువంటి పంటలు తేలిక, మధ్యస్థ నేలల్లో కంది, తక్కువ కాల పరిమితిగల కూరగాయలు సాగు చేయాలని తెలిపారు. అనంతరం మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల స్టాక్ వివరాలు, ఈపాస్ మిషన్ తనిఖీ, బుక్స్, స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసి డీలర్లకు స్టార్ రిజిస్టర్ల నిర్వహణలో పలు సూచనలు చేశారు. పత్తి పంట పరిశీలనలో భాగంగా రైతులకు రసం పీల్చే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్.పెద్దబాబుసాహెబ్, వ్యవసాయ విస్తరణాధికారులు కత్తి కృష్ణకుమారి, ఏడుకొండలు, బాలకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## నేడు ప్రత్యేక లోక్ అదాలత్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లా న్యాయ సేవా సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో ఈనెల 18న (నేడు) ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని జిల్లా న్యాయసేవా సంస్థ ఖమ్మం కార్యదర్శి పి. దేవి మానసా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెగోషియాబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం క్రింద పెండింగ్‌లో ఉన్న చెక్కు బౌన్స్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించేందుకు అవకాశం కల్పించబడుతుందన్నారు. సంబంధిత కక్షిదారులు ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని పరస్పర అవగాహనతో కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయ సేవా సంస్థ కార్యదర్శి దేవి మానసా కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/తల్లాడ:** మండలంలోని ఇరువురు మానసిక వికలాంగులకు తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం పాస్టర్ ఖమ్మంపాటి ఇశ్రాయేలు ఆర్థికసాయం అందించారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన ఆధూరి యోనా, మరియమ్మ దంపతుల కుమార్తె బ్లెస్సీ కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ఆ చిన్నారికి రూ.2వేలు, మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన తెల్లపుట్ట కృష్ణయ్య పక్షవాతంతో బాధపడుతుంటే ఆ కుటుంబానికి రూ.3వేలు రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఇశ్రాయిల్ మాట్లాడుతూ..మానవసేవే మాధవసేవగా నిరుపేద కుటుంబాలకు తనవంతు సాయంగా అందించినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో వెనుకబడిన నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాస్టర్లు గుంటి బాబూరావు, దేవసహాయం, నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.



## మండల అధికారులకు శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/తల్లాడ:** మండలంలోని రైతు వేదికలో గురువారం మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, సంవత్సరాల ప్రణాళిక 202627, 202728, 202829 అమలుపై అవగాహన, వీబీజీఆర్ఏఎంఈ అంశంపై శిక్షణ, ఎస్‌డబ్ల్యూఎం (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్‌రాజు, ఇంఛార్జి ఎంపీఓ హరికృష్ణ, శిక్షకులు పరశురాం, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని అంశాలపై వివరించారు. గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులు సూచించారు.

## రైతులు పంట కుంటలను ఏర్పాటు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రస్తుత వర్షాభావ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మండలంలోని రైతులు పంట కుంటలను ఏర్పాటు చేయించుకోవాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్, మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పిండిప్రోలు, జల్లేపల్లి, హైదర్‌సాయిపేట గ్రామాల్లో పంటలు సాగు, ఫామ్ పాండ్ల నిర్మాణంపై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, భూగర్భ జలాలు పెరిగే విధంగా పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంట కుంటలు ఏర్పాటు చేసుకునే రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకం కింద నూరుశాతం సబ్సిడీతో ఈజిఎస్ కింద ఏర్పాటు చేయించటం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ యూరియా యాప్ సమస్యలను నివృత్తి చేసుకునేందు సంబంధిత క్లస్టర్ ఎఇఓను సంప్రదించాలని తెలిపారు. యూరియా కొరతలేదని, ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు సాయికుమార్, హసీనా, రైతులు పాల్గొన్నారు.



## ముదిగొండ డంపింగ్ యార్డ్‌లో ప్రభుత్వ ఔషదాల కలకలం

**ప్రజాపక్షం/ ముదిగొండ:** మండల కేంద్రంలోని డంపింగ్‌యార్డ్‌లో ప్రభుత్వ ఆసుపత్రులకు చెందినట్లు అనమానిస్తున్న ఔషధాలు, ఉపయోగించిన వైద్య సామాగ్రి బయటపడటం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం ప్రకారం కొందరు ఆర్‌ఎంపీలు ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి అధిక మొత్తంలో ఉచిత ఔషదాలను సేకరించి గ్రామాల్లో రోగులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్ముడుపోని ఔషధాలను రాత్రి సమయంలో ప్లాస్టిక్ సంచుల్లో కట్టి డంపింగ్ యార్డ్‌లో పడేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపయోగించిన సూదులు, ఇంజిక్షన్ సీసాలు, సెలైన్ బాటిళ్లు, కాటన్, ఇతర వైద్య వ్యర్థాలను కూడా సాధారణ చెత్తతో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు తెలియకుండా చెత్త సేకరణ వాహనాల్లో వేస్తున్నారనే ఆరోపనలున్నాయి. ఇది బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలకు విరుద్ధమని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ ఘటనపై విచారణ ప్రారంభించారు. డంపింగ్ యార్డ్‌లో లభ్యమైన ఔషధాలు ప్రభుత్వ ఆసుపత్రివేనా? అవి అక్కడికి ఎలా చేరాయి? బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగిందనే అంశాలపై ధర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. అధికారులు నిజానిజాలు తేల్చి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటంకు సిద్ధం కావాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం మణుగూరు మండలం రామంజివరం గ్రామంలో సిపిఐ కార్యాలయం దగ్గర అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బాడిస సతీష్, నోముల రవి లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎస్కే సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం సంపన్న వర్గాలకు పెద్దపీట వేస్తుందని సామాన్యుడికి చేయూత అందించే పరిస్థితి లేదని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికీ అవి అమలు చేయలేదని నల్లధనాన్ని తెల్లదనంగా మారుస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి జైలలోకి నేడుతున్నారని వారు ఆరోపించారు. ఒకవైపు దేశంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెట్రోల్ డీజిల్, గ్యాస్ వంట నూనెలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యుడు మోయలేని భారంతో కాలం వెళ్లబుచ్చుతున్నారని వారు ఆరోపించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ విబిఆర్ పథకాన్ని తీసుకురావడం సరేంది కాదని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా విభజించి కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని వారు ఆరోపించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నీరు ఈ ప్రాంత అన్ని మండలాలకు అందించాలని, తలంపున గోదావరి పెట్టుకొని నీరు ఎక్కడికో తీసుకుపోతున్నారని ఈ ప్రాంత వాసులకు కూడా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నీరు అందించాలని, వారి డిమాండ్ చేశారు. నేటికీ వర్షా ప్రభావం లేకుండా రైతులు అల్లాడిపోతున్నారనీ అన్నారు. అర్హులైనటువంటి వారందరికీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై త్వరలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పాదయాత్ర నిర్వహించనున్నామని దీనికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ప్రజాసంఘాలు పాల్గొంటున్నారని, రేపు జరగబోయే పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి యాత్ర విజయవంతం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అయోధ్య స్మారక స్థూపంకు భూమి పూజ (శంకుస్థాపన)...**

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య మరణించి ఆగస్టు 6 నాటికి సంవత్సరం కావస్తున్న సందర్భంగా మణుగూరు రామంజవరం లో ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించనున్నామని దీనికోసం శుక్రవారం ఉదయం రామంజవరం గ్రామం సిపిఐ కార్యాలయం ఆవరణలో స్మారక స్థూప నిర్మాణానికి సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి , మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు సొందే కుటుంబరావు, రామంజవరం సర్పంచ్ బాడిశ కల్పన, సాంబయ్య గూడెం సర్పంచ్ చీడం ఉషారాణి, ఎస్కే సర్వర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, కొత్తపల్లి సీతారాములు, ఆధర్ల రాములు, వజ్జా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన ప్రసాద్, భీమరాజు కృష్ణ, డొంక రాములు, ఎల్లారావు, మదర్, మామిడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కిన్నెరసాని గురుకుల పాఠశాల విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/పాల్వంచ :** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనభరిచి జాతీయ స్థాయికి చేరుకోవాలని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్‌కుమార్ శుక్రవారం ఆకాంక్షించారు. శుక్రవారం ప్రజాపక్షంతో మాట్లాడుతూ మెదక్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు జరిగే 4వ, తెలంగాణ రాష్ట్ర మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్‌లో మా పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్. ప్రవీణ్ ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలలో కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలు, పీఈటి ఎం. రాజేష్, పీడి నాగార్జుల శిక్షణ, పర్యవేక్షణలో నిరంతర సాధన చేసిన ఫలితంగానే రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడని చెప్పాడు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రవీన్‌ను అభినందించారు.

# తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/ఇల్లందు:** ఈనెల 18,19 తేదీల్లో పాల్వంచలో జరిగే తెలంగాణ గిరిజన సమైక్య 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె సారయ్య, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర సమితి సభ్యుడు గుగులోత్ కృష్ణ పిలుపునిచ్చారు. పోడు భూములకు పట్టాలు, జీవో 3 పునరుద్ధరణ, ఏజెన్సీ డీఎస్సీ, గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇళ్లు, ట్రైకార్ రుణాలు, విద్య వైద్యం, రహదారులు, సాగు, తాగునీటి వంటి సమస్యలపై మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లుల తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఆలేం రాఘవేంద్రరావు, మాలోత్ హరిసింగ్, భానోత్ రాములు, ధరవత్ రాందాస్, సనప వెంకన్న, అజ్మీరా కిషోర్, ఆలేం సుధాకర్, ఉప సర్పంచ్ షేక్ ఖాసీం, మంచాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/పాల్వంచ :** భూ రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వే నిర్వాహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మండల పరిధి సారెకట్ల గ్రామంలో జరిగే భూ సర్వే పనులను శుక్రవారం పరిశీలించారు. సర్వే జరుతున్న తీరును, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే ద్వారా ఖచ్చితమైన భూముల హద్దులు నిర్థారించబడతాయని,భూ రిఆకర్డులు నవీకరించబడతాయని చెప్పారు. దీనితో భూ వివాదాల పరిష్కారానికి దోహదపడతాయని, యాజమానులకు పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలతో సమన్వయం చేసుకొని నిభంధనల మేరకు సర్వే పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు, నాణ్యమైన బోధన, అభ్యాస ఫలితాలను పెంచేందుకు అధికారులు, ఉపాద్యాయులు సమన్వయంతో పని చేయాలని, ఫ్రీ ప్రైమరీ ప్రవేశాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంభంధిత అధికారులను, అద్యాపకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మధు, కోడిపుంజులవాగు సర్పంచ్ మహేశ్వరి, రెవిన్యూ, సర్వే, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ముతాపురం చెరువు చేపల వేలం

## రూ.2.5 లక్షలకు వేలంలో దక్కించుకున్న వాసు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని ముటాపురం గ్రామంలోని చెరువులో చేపల వేలం పాట నిర్వహించారు. గ్రామం లో శుక్రవారం వాటాదారుల సమక్షంలో వేలం పాట నిర్వహించారు. 2027 మృగశిర కార్తె వరకు చేపలు వేలంపాట దారుకు హక్కు కల్పించే విధంగా వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన బెల్లం వాసు 2.5 లక్షల కు వేలం పాటలో చెరువు లోని చేపల ను దక్కించుకున్నారు. మొదట విడతగా రూ.62,500 నగదు ను వాటాదారులకు చెల్లించారు. మిగతా సొమ్మును చేపల వేట కు ముందే చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. రూ.40 వేల విలువైన చేప పిల్లలు ఉచితంగా వచ్చినందున్న ఆ నగదు ను స్థానిక రామాలయం అభివృద్ధి కోరకు కమిటికి అందించారు. అందుకు కృషి చేసిన భాగం హనుమంతరావు ను కమిటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేలం పాటలో సర్పంచ్ రామారావు, కమిటి ప్రతినిధులు శేఖర్ రావు, బెల్లం పుల్లయ్య, బీ.రామోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. వేలం పాటలో చెరువు చేపలను దక్కించుకున్న వాసు ను పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అభినందించారు.

# 'సర్'లో పాల్గొన్న సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామానికి చెందిన సర్ ప్రోగ్రాం కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ సర్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ ప్రోగ్రాం కార్యక్రమంలో అందరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కాపాడుకోవాలని, అపోహలకు తావు లేదని, అధికారుల దగ్గర పూర్తి సమాచారం వివరాలు ఉన్నాయని, ధైర్యంగా సర్ ప్రోగ్రాం లో పాల్గొని నమోదు చేయించుకోవాలని వారన్నారు.

# ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం




**ప్రజాపక్షం/కరకగూడెంః** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీకి చెందిన తమ్మిశెట్టి చక్రపాణికి వైద్య చికిత్స నిమిత్తం రూ.4 లక్షల రూపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ని శుక్రవారం మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయన సతీమణి తమ్మిశెట్టి రమణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య సహాయ పథకాల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తమ్మిశెట్టి చక్రపాణి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి రమణి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తప్పనిసరి



**ప్రజాపక్షం/గుండాల:** ఆహార వ్యాపారులు తప్పని సరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఆహార భద్రత అధికారి శరత్ సూచించారు. గుండాల మండలంలోని పలు ఆహార వ్యాపార సంస్థల్లో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం, గడువు తేదీలు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల అమలును పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా 3 చట్టపరమైన నమూనాలు, 4 నిఘా నమూనాలు సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఆహార కల్తీ, సురక్షిత ఆహార వినియోగంపై అవగాహన కల్పించారు. ఫుడ్‌సేఫ్టీ ఆన్‌వీల్స్ మొబైల్ ల్యాబ్ ద్వారా పాలు, నూనెలు, మసాలా పదార్థాల్లో కల్తీని గుర్తించే విధానాలను వివరించారు. ఈసందర్భంగా శరత్ మాట్లాడుతూ హోటళ్లు, బేకరీలు, స్వీట్స్ షాపులు, కిరాణా దుకాణాలు, మాంసం విక్రయ కేంద్రాలు సహా అన్ని ఆహార వ్యాపారులు నిబంధనలు పాటించాలని సూచించారు. కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం 2006 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పామాయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

## -బాయిలింగ్ ఛాంబర్ లీక్..ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో అర్ధరాత్రి ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలోని బాయిలింగ్ ఛాంబర్ ఒక్కసారిగా లీక్ కావడంతో మరుగుతున్న వేడి నీరు కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో గణేష్, శివరామ్ అనే ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. రాత్రి షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో సాంకేతిక లోపంలో బాయిలింగ్ ఛాంబర్ నుంచి వేడి నీరు ఒక్కసారిగా బయటకు రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వెంటనే స్పందించిన తోటి కార్మికులు, ఫ్యాక్టరీ సిబ్బంది క్షతగాత్రులను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మెరుగైన వైద్యం కోసం తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫ్యాక్టరీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి సాంకేతిక లోపమా..లేక భద్రతా చర్యల్లో నిర్లక్ష్యమా అనే కోణంలో విచారణ చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షేమ నిధిని కార్మికులకే ఖర్చు పెట్టాలి




**-అదనపు కలెక్టర్‌కు ఏఐటియుసి వినతి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు కార్మికులకే ఖర్చు పెట్టాలని బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరి రామ కృష్ణ తెలిపారు. శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి కలెక్టరేట్‌లో అందజేశారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నుంచి రావాల్సిన క్లెయిమ్స్ జీవో నెం.12 ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ ఇవ్వడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే జీవో నెం. 12ను రద్దు చేసి సంక్షేమ బోర్డు నందు ఏఎల్‌వో ద్వారానే క్లెయిమ్స్‌ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. సిఎస్‌ఐ ద్వారా హెల్త్ చెకప్‌లు కార్మికులకు చేస్తున్నారని వాటి వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని దానిని రద్దు చేసి తక్షణమే కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా వివిధ కారణాల చేత కార్మికులకు రావాల్సిన క్లెయిమ్స్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కార్మికులు నూతనంగా భవన నిర్మాణ కార్మిక సంఘంలో చేసుకోవాలంటే పనిచేస్తున్న యజమాని వద్ద నుంచి పనిచే స్తున్నట్లు నమోదు పత్రాన్ని వారి లైసెన్స్ నెంబర్‌తో క్లెయిమ్స్‌తో జత పర్చాలని అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రన్నారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సహజ మర ణానికి ఇచ్చే నష్టపరిహారం ఐదు లక్షలకు పెంచాలని, 55 సంవత్స రాలు నిండిన కార్మికులకు నెలవారి పెన్షన్ ఆరువేలు మంజూరు చేయాలని, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్, గృహ వసతి, అడ్డాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, బిల్డింగ్ కన్‌స్ట్ర క్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వల్లూరి శ్రీనివాసరావు, వీర బాబు, మణికంఠ, రామనాధం చారి, శ్రీనివాసరావు, ప్రసాద్, వెంకటే శ్వర్లు పాల్గొన్నారు.

# నిత్య శ్రామికుడే ప్రజా సేవకుడై..

**- స్వయంగా బ్లీచింగ్ చల్లిన కౌన్సిలర్ దండి రంగారావు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్న 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగా రావు మరోసారి తన సేవా నీరతిని చాటుకున్నారు. సిపిఐ నాయ కుడిగా నిత్య శ్రామికుడిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరా డిన ఆయన ప్రస్తుతం కౌన్సిలర్‌గా వార్డు అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ కార్యక్రమంలో భాగంగా తన 28వ వార్డులో వీధుల పరి శుభ్రతకు చర్యలు చేపట్టడమే కాకుండా స్వయంగా బ్లీచింగ్ పౌ డర్ చల్లి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని కౌన్సిలర్ తెలిపారు. పదవి అనేది ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన బాధ్యత అని భావిస్తున్నానని కౌన్సిలర్ తెలిపారు. కేవలం సూచనలు ఇవ్వడానికి పరిమితం కాకుండా, స్వయంగా కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు పంటల కుంటలు నిర్మించుకోవాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం విప్పలమడక గ్రామంలో వైరా డివిజన్ ఏడిఏ టి.కరుణ, వైరా మండల వ్యవసాయ అధికారి మయూన్ మంజు ఖాన్ శుక్రవారం ఎలినోవో ప్రభావంపై అవగా హన సదస్సు నిర్వహించారు. రైతులు వాతావర ణాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షపాతాన్ని బట్టి ఆరుతడి పంటలు పండించాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఎలినినో లాంటి గడ్డు పరి స్థితులను ఎదుర్కోవాలి అంటే ప్రతి ఒక్క రైతు పంట కుంటలు నిర్మించుకోవాలని సూచించారు. పంటల కుంటల భూగర్భ జలాలను ఉంచడంలో దోహదపడతాయి. అదేవిధంగా బోర్‌వెల్‌కు ఉపయోగపడి పంటకు సరిపడా నీరు అందించడానికి వాటర్ రీచార్జర్ ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో యశ్వంత్, మేడా సంపత్, తుమ్మల జాన్‌పాపయ్య, దేవభక్తిని అర్జున్‌రావు, ఆకుల ప్రసా, కొలికొండ వీరభద్రరావు, కాసిమళ్ళ రోశాలు పాల్గొన్నారు.

# వర్షపు నీటి సంరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలి



**వైరాలో జల్ సంచయ్ జన్ భాగిదారి 3.0 కార్యక్రమంలో చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు బిసి కాలనీలో శుక్రవారం జల్ సంచయ్ జన్ భాగిదారి(జెఎస్‌జెబి) 3.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లా డుతూ భారత ప్రభుత్వం జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జల్ సంచయ్ జన్ భాగిదారి 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం, నీటి వృధాను నివారిం చడం, భూగర్భ జలాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతిని ధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువత కలిసి వర్షపు నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని సూచిం చారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను అమలు చేయడం, చెరువులు, కుంట లను పరిరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి భవిష్యత్ తరా లకు నీటి భద్రత కల్పించవచ్చని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ పరిర క్షణలో భాగంగా ప్రతి కుటుంబం నీటి సంరక్షణను దినచర్యలో భాగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొని వర్షపు నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు తొమ్మిది మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.3.26 లక్షల చెక్కులను ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, సర్పంచ్ కాపా ఆదినారాయణలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథ కాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు నిధికొండ బాలయ్య రూ. 15వేలు, మూడ్ బంగారి రూ. 20వేలు, బోడా గాగ్రి రూ.17వేలు, తేజావత్ మంగమ్మ రూ.25వేలు, గరిడి వెంకటలక్ష్మి రూ. 21వేలు, మూడ్ ప్రియాంక రూ. 60వేలు, బానోత్ చావలి రూ. 48వేలు, కూరాకుల సత్యం రూ. 60వేలు, జి. శ్రీకాంత్ రూ. 60వేలు మంజూరయ్యాయి. ఆప దలో ఉన్న మాకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ కిషోర్, మూడ్ శంకర్, ఉయ్యాల వెంకటనర్సయ్య, కుతుంబాక సత్యనారాయణ, బాల గాని రామలింగం, పరుచూరి శ్రీనివాస్, ఆవుల జానకి రామయ్య, తొలుపునూరి శ్రీను, ఉర్ల గొండ గురవయ్య పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**-జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి దేవి మానసా**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చునని జిల్లా న్యాయ సేవా సంస్థ ఖమ్మం కార్యదర్శి పి. దేవి మానసా తెలిపారు. మిషన్ బాల సురక్ష, శిక్షా ప్లాన్, నాల్సా 2015 అమల్లో భాగంగా శుక్రవారం దానవాయి గూడెం టిజిఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థినీలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానసా మాట్లాడుతూ విద్యా హక్కు విద్యార్థుల బాధ్యత అనే అంశంపై మాట్లాడుతూ పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 గురించి వివరించారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవ చ్చునని తెలిపారు. విద్య యొక్క ప్రాముఖ్యత, నిర్బంధ విద్య, మొదటితరం విద్యార్థులకు ప్రేర ణ, తల్లిదండ్రుల పాత్ర, రెసిడెన్షియల్ పాఠశాలలో యో గా, విద్యార్థుల బాధ్యతలు, భద్రతపై అవగా హన కల్పించారు. నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీ సెస్ టు చిల్డ్రన్ అండ్ థెయిర్ ప్రొటెక్షన్ స్కీమ్ 2015 ద్వారా పిల్లలకు ఉచిత న్యాయ సహాయం రక్షణ, వారి హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాప కులు, వార్డెన్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో వన మహోత్సవం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరం లోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో నిర్వ హించిన వన మహోత్సవం సందర్భంగా విద్యా ర్థులు వన మహోత్సవ చైతన్య ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ప్రారంభించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పూలు, పండ్ల మొక్కలు నాటారు. మొక్కల ప్రయోజనాన్ని వివరిస్తూ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. ఈ వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హార్టికల్చర్ అధికారిణి రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలన్నారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతతో ప్రతి ఏడాది నిర్వహిస్తున్నా మన్నారు. పాఠశాల పరిసరాల్లో ఉన్న చెట్లు తమ పాఠశాల విద్యార్థులు నాటినవేనని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజున తప్పనిసరిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అనం తరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్గత కుమ్ములాటల్లో జిల్లా మంత్రులు

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** జిల్లా మంత్రులు అంతర్గత కుమ్ములాటల్లో మునిగిపోయారని, రైతుల సమస్యల పరిష్కారం కంటే సమావేశాలు, సమీక్షలకే ప్రభుత్వం పరిమితమైందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. శుక్రవారం సత్తుపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టుపై ఒక మంత్రి వరుసగా సమీక్షలు నిర్వహిస్తుండగా, మరో ఇద్దరు మంత్రులు కూడా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించడం అంతర్గత విభేదాలకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. సమావేశాలు జరుగుతున్నా రైతులకు ప్రయో జనం కనిపించడం లేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు రూ.19 వేల కోట్ల అంచనాతో రూపకల్పన జరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సుమారు రూ.10 వేల కోట్ల వ్యయంతో 80 శాతం పనులు పూర్తయ్యా యని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,000 కోట్ల మేర ఖర్చు చేసి మొత్తం ఘనత తమదేనని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. ఇందిరా సాగర్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్య లను ప్రస్తావిస్తూ, ఆ ప్రాజెక్టు అమలై ఉంటే పోలవరం ముంపు కార ణంగా ఇబ్బందులు ఎదురయ్యేవని అన్నారు. నాగార్జునసాగర్ ఆయక ట్టుతో పాటు ఇతర ప్రాంతాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును చేపట్టిందని చెప్పారు. బీఆర ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సత్తుపల్లి పోలీస్ స్టేష న్‌లో ఓ ఎస్ఐ కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తూ, బీఆర్ఎస్ నాయ కులు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి ఫోటోలు, వీడియోలు తీసి కాంగ్రెస్ నాయకులకు పంపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఖరిని ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని, కేసులకు భయపడకుండా పార్టీ శ్రేణులు పనిచేయా లని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కూసంపూడి మహేష్, బెల్లంకొండ రాము, మహేంద్ర బాషా, కొత్తూరు ఉమామహే శ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, రఫీ, దొడ్డ శంకరరావు, మల్లూరి అంకమరాజు, పర్వతనేని వేణు, కాలనీ వెంకటేశ్వరరావు, అద్దంకి అనిల్, అమరవరపు కృష్ణారావు, పాషా, మోరంపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 2వ వార్డు కౌన్సిలర్‌కు దయాకర్‌రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** గత పదిరోజులుగా మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతున్న ఏదులాపురం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూపను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయా కర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇంటి వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యులు సూచనల మేరకు చికిత్స కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమారుడు, కాంగ్రెస్ యువజన నాయకుడు ఏనుగు మహేష్, వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.